# దేవుడు ధారాళముగా అనుగ్రహించువాడు

**స్తుతి**—దేవుడు ఏమైయున్నాడో దానినిబట్టి, దేవుని యొక్క గుణగణాలనుబట్టి, ఆయన నామమునుబట్టి, ఆయన స్వభావమునుబట్టి ఆయనను స్తుతించుదాము.

దేవుని గుణ లక్షణములు—దేవుడు ధారాళముగా ఇచ్చువాడు.

**నిర్వచనము**—సమృద్ధిగా దీవెనలు దయచేయువాడు, దాతృత్వము కలిగి సమస్తమును సమకూర్చువాడు.

లేఖన భాగములు—ద్వితీయోపదేశకాండము 2:7, కీర్తనలు 65:9-13, యోహాను 3:16, యోహాను 10:10, రోమీయులకు 8:32.

**పాపములు ఒప్పుకొనుట**—మౌనముగా దేవుని యెదుట మన పాపములను ఒప్పుకుందాము. మనము మన పాపములను ఒప్పుకొనినయెడల ఆయన నమ్మదగినవాడును, నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేయును. I యోహాను 1:9 (NASB)

కృతజ్ఞతలు చెల్లించుట—దేవుడు చేసిన ప్రతి కార్యములకు ఆయనకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుదాము. ప్రతి విషయమునందు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి. ఈలాగు చేయుట యేసుక్రీస్తునందు మీ విషయములో దేవుని చిత్తము.
I థెస్సలోనికయులు 5:16

మధ్యవర్తిత్వము—ఇతరుల తరుపున ప్రార్ధించుటకు దేవుని వద్దకు వద్దాము.

మన స్వంత పిల్లల కొరకు—ఒక్కొక్క తల్లి ఒక్క బిడ్డ కొరకు ప్రార్ధించాలి. మొదట దేవుని వాక్యాన్ని పెట్టి ప్రార్ధించాలి. ఆ తర్వాత వారియొక్క ప్రత్యేకమైన ప్రార్ధనావసరత కొరకు ప్రార్ధించాలి.

**లేఖన భాగము**—ప్రభువా,_____ అతడు/ఆమె ధారాళముగా ఇచ్చు స్వభావము కలిగి స్వీయసమృద్ధిని పొందునట్లును, మరియు ఇతరులను సేదతీర్చుట ద్వారా తానును సేదతీరునట్లు సహాయము చేయుము తండ్రి. (సామెతలు 11:25)

మొదటి తల్లి ఎంపిక చేసిన బిడ్డ యొక్క ముఖ్యమైన ప్రార్ధనావసరత
రెండవ తల్లి ఎంపిక చేసిన బిడ్డ యొక్క ముఖ్యమైన ప్రార్ధనావసరత
మూడవ తల్లి ఎంపిక చేసిన బిడ్డ యొక్క ముఖ్యమైన ప్రార్ధనావసరత

**ఉపాధ్యాయులు / పాఠశాల సిబ్బంది**—ఈ క్రింది వాక్యమును బిడ్డల కొరకు పెట్టి ప్రార్ధించండి.

లేఖన భాగము _______ చీకటిలో నుండి వెలుగులోనికి సాతాను అధికారము నుండి దేవుని వైపునకు తిరిగి, నీ యందలి విశ్వాసముచేత, పాపక్షమాపణను, పరిశుద్ధపరచబడిన వారిలో స్వాస్థ్యమును పొందునట్లు వారి కన్నులు తెరువుము దేవా! అపోస్తలులుల కార్యములు 26:18.

**పాఠశాల యొక్క అవసరతలు**

1. మీ పాఠశాలలో ఆత్మీయ ఉజ్జీవము కొరకు మరియు ఆధ్యాత్మిక మేల్కొలుపు కొరకు ప్రార్ధించండి.
2. మీ పాఠశాలలో టీచర్లు మరియు విద్యార్ధుల యొక్క క్షేమము కొరకు ప్రార్ధించండి.
3. మీ పాఠశాలలోని ఇతర ప్రార్ధనావసరతల కొరకు ప్రార్ధించండి.

**ప్రార్ధించే తల్లుల ప్రార్ధనావసరతలు**

1. ప్రపంచములో ఉన్న ప్రతి పాఠశాల ప్రార్ధన చేత కప్పబడాలి మరియు ప్రార్ధించే గుంపులు నిలకడగా ఉండాలి అని ప్రార్ధించండి.
2. ఈ పరిచర్య దేవుని కాపుదలలో వుండునట్లు మరియు పవిత్రతతోను, ఐక్యతతోను ఉండునట్లు ప్రార్ధించండి.
3. ఈ పరిచర్యలో అనేకమైన ప్రార్ధించే గుంపులను సన్నద్ధము చేయడానికి, అనేక దేశాలకు ఈ పరిచర్య చేరుటకు మరెంతో మంది దాతలు ఈ పరిచర్యలో పాలిభాగస్థులవుటకు ప్రార్ధించండి.

**ప్రార్ధనా సహవాసములో మనము ప్రార్ధించే ప్రతి అంశము ఈ సహవాసములోనే గుప్తంగా ఉంటుంది.**

Moms in Prayer INTERNATIONAL
మామ్స్ ఇన్ ప్రేయర్